వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, డిసెంబరు 30, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మహిళ హత్య కేసు.. కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్‌లో జరిగిన ఒక హత్య కేసులో కూకట్‌పల్లి కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులోని నిందితుడికి మరణశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భరత్ నగర్‌లో 2011లో జరిగిన హత్య కేసులో కోర్టు ఈ తీర్పును వెలువరించింది. ఈ కేసులో నిందితుడు కరణ్ సింగ్‌కు మూడవ అదనపు డిస్ట్రిక్ట్ జడ్జి వెంకటేశ్వర రావు మరణశిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు. నిందితుడికి 14 సంవత్సరాల తర్వాత శిక్ష పడింది. కరణ్ సింగ్ 2011లో ఒక మహిళను హత్య చేశాడు. వివాహేతర సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని పోలీసుల విచారణలో తేలింది. అప్పటి సనత్ నగర్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొన్న పోలీసులకు, అధికారులకు సీపీ అవినాశ్ మహంతి అభినందనలు తెలిపారు.

# ఆరోగ్యం ఎలా ఉంది?

అసెంబ్లీ ప్రారంభానికి ముందే అరుదైన దృశ్యం

విపక్ష నేత కేసీఆర్ వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగిన సీఎం

సభలోకి రాగానే లేచి నిల్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

శాసనసభలో కొత్త సంప్రదాయానికి తెరలేపిన రేవంత్

ఏడు నిమిషాలకే సభ నుంచి వెళ్లిపోయిన కేసీఆర్

'ఎందుకు వెళ్లారో ఆయన్నే అడగండి' - మీడియాకు సీఎం స్పష్టం



హైదరాబాద్, డిసెంబరు 29 : తెలంగాణ శాసనసభలో సోమవారం అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా విపక్ష నేత, మాజీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. "ఆరోగ్యం ఎలా ఉంది? బాగున్నారా?" అంటూ యోగక్షేమాలు అడిగి కరచాలనం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉదయం 10:29 గంటలకు కేసీఆర్ సభలోకి ప్రవేశించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే సీఎం రేవంత్‌రెడ్డి సభలోకి వచ్చారు. తన సీటు నుంచే నమస్కరించిన సీఎం, కేసీఆర్ స్పందించకపోవడంతో లేచి ఆయన కుర్చీ వద్దకు వెళ్లి మరీ పలకరించారు. అనంతరం తిరిగి తన స్థానానికి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్కతో పాటు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తదితరులు కూడా కేసీఆర్‌ను పలకరించారు. సీఎం సభలోకి రాగానే కేసీఆర్‌తో పాటు 17 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేచి నిల్చగా, కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి మాత్రం తమ సీట్లలోనే కూర్చుని ఉండడం గమనార్హం.

### సరికొత్త సంప్రదాయానికి నాంది

రాష్ట్ర అవతరణ నుంచి ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి కూడా విపక్ష నేత వద్దకు స్వయంగా వెళ్లి పలకరించిన

(మిగతా 2వ పేజీలో)



## మీసాలు పెంచడం సులువు.. పాలన చేయడమే కష్టం: కేటీఆర్

పాలమూరుపై రంధ్రాన్వేషణ రాష్ట్రానికే నష్టం

కేసీఆర్ సభకు వస్తున్నారనే నీళ్ల చర్చకు హడావుడి

నిఘా వ్యవస్థపై సీఎం స్పష్టత ఇవ్వగలరా?

ఫిరాయింపులకు పాల్పడిన వారికి డోర్లు క్లోజ్: కేటీఆర్

హైదరాబాద్: గడ్డం పెంచినోళ్లంతా గబ్బర్ సింగ్ కాలేరని, మీసాలు పెంచడం సులభమే కానీ పాలన చేయడమే అసలైన సవాల్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు వ్యాఖ్యానించారు. శాసనసభ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఎద్దేవా చేశారు. గడ్డం, మీసాలపై చేసిన వ్యాఖ్యలు తనను ఉద్దేశించినవిగా భావించడం లేదని, బహుశా వారి పార్టీ పెద్దలకే వర్తిస్తాయేమోనని వ్యాఖ్యానించారు. శాసనసభలో ప్రతిపక్ష నేత కేసీఆర్‌ను సీఎం అభివాదం చేయడంపై స్పందిస్తూ, తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కేసీఆర్‌కు గౌరవం ఉండడం సహజమని, సభలో కలవడం సంస్కారమైతే సరిపోతుందని అన్నారు. రాజకీయ ప్రత్యర్థులు కూడా పరస్పరం గౌరవంగా వ్యవహరించే వాతావరణం అవసరమని వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై రంధ్రాన్వేషణ చేయడం వల్ల రాజకీయంగా బీఆర్ఎస్‌కు నష్టం ఏమీ ఉండదని, కానీ రాష్ట్రానికే నష్టం జరుగుతుందని కేటీఆర్ అన్నారు. పాలమూరు ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఉద్దేశంతోనే పనులు నిలిపేశారని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు ఒప్పుకున్నది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలంటూ డిమాండ్ చేస్తున్నవారే ఆయన వస్తున్నారని తెలిసి

(మిగతా 2వ పేజీలో)



## ఎదురుదాడికి సిద్ధం కండి

**బీఆర్ఎస్ అబద్ధాలకు ఫుల్‌స్టాప్ పెట్టాలి**

లెక్కలు-డాక్యుమెంట్లతో సమాధానం ఇవ్వాలి

ఎవరూ వెనక్కి తగ్గొద్దు: సీఎం రేవంత్

హైదరాబాద్: రాబోయే శాసనసభ సమావేశాల్లో అధికార పక్షం ఎట్టి పరిస్థితుల్లోనూ రక్షణాత్మకంగా వ్యవహరించవద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నదీ జలాల పంపిణీ, పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టులపై వాస్తవాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని మంత్రులు, ప్రభుత్వ విప్‌లకు దిశానిర్దేశం చేశారు. ఈసారి అసెంబ్లీలో పూర్తిగా అటాక్ మోడ్‌లోకి రావాలని సూచించారు. సోమవారం అసెంబ్లీ తొలి రోజు వాయిదా అనంతరం సీఎం తన చాంబర్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ విప్‌లతో సుమారు 35 నిమిషాల పాటు సమావేశమయ్యారు. శాసనసభలో ప్రతిపక్షాన్ని ఎలా ఎదుర్కోవాలి, ఏ అంశాలపై ఎలా స్పందించాలన్న దానిపై స్పష్టమైన మార్గదర్శనం చేశారు. "పాలమూరు-రంగారెడ్డి, కృష్ణా జలాల అంశాలపై అసెంబ్లీకి రావాలని మనమే కేసీఆర్‌ను ఆహ్వానించాం. ఆయన వస్తే కథలు చెబుతారు. ఆ కథలే నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తారు. అలా

(మిగతా 2వ పేజీలో)

## 5 డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి

రెండేళ్లయినా పీఆర్సీకి కదలిక లేదు

రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర మనోవేదనలో

ఓపీఎస్, సీపీఎస్‌పై స్పష్టత లేదు

జీరో అవర్‌లో ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండటం దారుణమని, దేశంలో ఎక్కడా లేని పరిస్థితి తెలంగాణలో నెలకొందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా పీఆర్సీ విడుదల చేయకపోవడం ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. శీతాకాల శాసనసభ సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వానికి రథచక్రాల్లాంటి వారని, వారు సంతృప్తిగా ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సజావుగా చేరుతాయని హరీశ్‌రావు అన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలోని ఉద్యోగులంతా తీవ్రమైన మనోవేదనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఆలస్యమవడంతో ఇప్పటివరకు 39 మంది మనోవేదనతో మరణించారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో 17 వేల మంది

(మిగతా 2వ పేజీలో)

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్‌షా

అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా

బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం

అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ




## బీఆర్ఎస్ చేతకానితనంతోనే రాష్ట్రానికి నష్టం: మంత్రి ఉత్తమ్

45 టీఎంసీలే అన్నది వక్రీకరణే

కృష్ణా-గోదావరి జలాల విభజన చేసింది బీఆర్ఎస్‌నే

పనులు నెమ్మదిగా చేయాలని చెప్పిందెవరు?

90 టీఎంసీలు, 12 లక్షల ఎకరాలే మా లక్ష్యం



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్ అబద్ధాల పునాదులపైనే రాజకీయం చేస్తోందని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ చేతకానితనంతోనే తెలంగాణకు తీరని నష్టం జరిగిందని, ఇప్పుడు ఆ వైఫల్యాలను దాచిపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీలే కోరిందంటూ హరీశ్‌రావు చేస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని స్పష్టం చేశారు. సోమవారం అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడుతూ ఉత్తమ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. వారి వాదనలు వింటుంటే అబద్ధాల ప్రచారానికి పేరుగాంచిన గోబెల్స్ కూడా ఆశ్చర్యపోయేవాడని ఎద్దేవా చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 90 టీఎంసీల నీటి కేటాయింపులతో, 12 లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా ఎంత ఖర్చయినా సరే పూర్తి చేస్తామని

(మిగతా 2వ పేజీలో)

## సుప్రీంకోర్టు స్టేతో జైలులోనే సెంగార్

ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులపై స్టే

తదుపరి ఆదేశాల వరకు విడుదల వద్దు


ఎమ్మెల్యే ప్రజాసేవకుడు కాదా? అని ప్రశ్న

హైకోర్టు వ్యాఖ్యలపై ధర్మాసనం విస్మయం

నాలుగు వారాల్లో కౌంటర్‌కు నోటీసులు


న్యూఢిల్లీ: ఉన్నావ్ అత్యాచారం కేసులో దోషి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్‌సింగ్ సెంగార్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అతడికి బెయిల్ మంజూరు చేస్తూ, జీవిత ఖైదు శిక్షను రద్దు చేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు సెంగార్‌ను జైలు నుంచి విడుదల చేయొద్దని స్పష్టంగా ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు ఎమ్మెల్యేను 'ప్రజాసేవకుడు'గా

(మిగతా 2వ పేజీలో)



## హైదరాబాద్ సహా పలు నగరాల్లో... నేడు 118 ఇండిగో విమానాలు రద్దు

::: విమానాల రద్దు అంశాన్ని వెబ్‌సైట్ ద్వారా తెలిపిన ఇండిగో



వాయిస్ టుడే
జనహితం - మనహితం
మంగళవారం, డిసెంబరు 30, 2025

# సుప్రీంకోర్టు స్టేతో జైలులోనే సెంగార్

పరిగణించలేమని చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. ఒక కానిస్టేబుల్ ప్రజాసేవకుడైతే, ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేను ఎలా మినహాయిస్తారని ప్రశ్నించింది. ఇది చట్టసభ సభ్యులకు ప్రత్యేక రాయితీ ఇచ్చినట్లవుతుందని వ్యాఖ్యానించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సీబీఐతో పాటు బాధితురాలు కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన వెకేషన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చట్టపరమైన అంశాలను లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది అత్యంత పాశవికమైన నేరమని తెలిపారు. ఘటన సమయంలో బాధితురాలి వయసు 16 ఏళ్లలోపేనని, కేవలం ఏడేళ్ల జైలు శిక్ష అనుభవించాడనే కారణంతో బెయిల్ ఇవ్వడం సరికాదని వాదించారు. సెంగార్ బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేసే ప్రమాదం ఉందని, బాధితురాలికి ప్రాణహాని కలగవచ్చని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే సెంగార్ తరఫు న్యాయవాదులు, పోక్సో చట్టానికి ఐపీసీ నిర్వచనాలను వర్తింపజేయడం న్యాయం కాదని వాదించారు. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తులపై విమర్శలు జరుగుతున్నాయని కూడా ధర్మాసనం దృష్టికి తెచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం సుప్రీంకోర్టు ధర్మాసనం ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను నిలిపివేస్తూ, నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని సెంగార్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ వరకు అతడు జైలులోనే ఉండాల్సిందేనని స్పష్టం చేసింది.





## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి... స్వాగతం పలికిన టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు

**రేపు వైకుంఠ ఏకాదశి... తిరుమల విచ్చేసిన తెలంగాణ సీఎం**

**కుటుంబ సమేతంగా వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్న రేవంత్ రెడ్డి**

తిరుమల : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం తిరుమల క్షేత్రానికి చేరుకున్నారు. ఆయనకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను చైర్మన్ శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి, ఏపీ మంత్రులు అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ కూడా పాల్గొన్నారు. రేపు (మంగళవారం) ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి శ్రీవారిని దర్శించుకోనున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన వైకుంఠ ద్వార దర్శనం చేసుకోనున్నారని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కాగా, సీఎం రేవంత్ రెడ్డి రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి వస్తారు. ఎల్లుండి నుంచి అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతారు.

## హైదరాబాద్ సహా పలు నగరాల్లో... నేడు 118 ఇండిగో విమానాలు రద్దు

హైదరాబాద్ : ప్రతికూల వాతావరణ పరిస్థితులు మరియు ఇతర సమస్యల కారణంగా ఈ రోజు 118 విమానాలను రద్దు చేసినట్లు దేశీయ విమానయాన సంస్థ ఇండిగో ప్రకటించింది. ఈ మేరకు ఆ సంస్థ తన వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. వీటిలో ఆరు విమాన సర్వీసులు నిర్వహణ కారణాలతో నిలిచిపోగా, మిగిలినవి వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రద్దు చేసినట్లు పేర్కొంది. హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, ముంబై, బెంగళూరు, కొచ్చిన్, కోల్‌కతా, అమృత్‌సర్, చండీగఢ్, జైపూర్, డెహ్రాడూన్, ఇండోర్, పాట్నా, భోపాల్ నగరాల్లో విమాన సర్వీసులు రద్దు చేయబడినట్లు ఇండిగో వెబ్‌సైట్ ద్వారా తెలిపింది. ఢిల్లీ, ఉత్తర భారతదేశంలోని అనేక విమానాశ్రయాలలో పొగమంచు వాతావరణ పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆ సంస్థ పేర్కొంది.

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్‌షా

భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు. ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# వైకుంఠ ఏకాదశికి ముస్తాబైన తిరుమల..

**రేపటి నుంచి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనం**

**భారీగా పూల అలంకరణలతో మెరిసిపోతున్న తిరుమల క్షేత్రం**

**డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు టోకెన్లు ఉన్నవారికే అనుమతి**

**సామాన్య భక్తుల కోసమే 20 గంటల దర్శన సమయం కేటాయింపు**

**భక్తులకు ఇబ్బంది లేకుండా 3 వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత**



తిరుమల: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో అత్యంత విశిష్టమైన వైకుంఠ ఏకాదశి పర్వదినానికి తిరుమల క్షేత్రం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. రేపు (డిసెంబర్ 30, మంగళవారం) నుంచి ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈసారి పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాన్ని కల్పించనున్నారు. ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దేందుకు టీటీడీ ఉద్యానవన విభాగం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. సుమారు 50 టన్నుల సంప్రదాయ పుష్పాలు, 10 టన్నుల పండ్లు, 4 లక్షల కట్ ఫ్లవర్స్‌తో ఆలయ ప్రాంగణాన్ని అద్భుతంగా అలంకరించారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగుల్లో తిరుమల కొండలు మెరిసిపోతున్నాయి. దర్శన ఏర్పాట్లపై టీటీడీ కీలక నిబంధనలను విధించింది. డిసెంబర్ 30 నుంచి జనవరి 1 వరకు కేవలం ముందుగా టోకెన్లు పొందిన భక్తులను మాత్రమే దర్శనానికి అనుమతిస్తారు. ఎలాంటి టికెట్లు లేని భక్తులు జనవరి 2 నుంచి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవచ్చు. దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును, ప్రింటెడ్ టోకెన్లను వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. భక్తుల ప్రవేశం కోసం కృష్ణతేజ, ఏటీజీహెచ్, శిలాతోరణం పాయింట్ల వద్ద ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. ఏకాదశి రోజున దాదాపు 70,000 మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని టీటీడీ ఛైర్మన్ బి.ఆర్. నాయుడు తెలిపారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏకంగా 20 గంటల పాటు దర్శన సమయాన్ని కేటాయించామన్నారు. క్యూలైన్లలో వేచి ఉండే వారికి శ్రీవారి సేవకుల ద్వారా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పానీయాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. భద్రత పరంగా 3,000 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. రేపు ఉదయం స్వర్ణ రథోత్సవం, మరుసటి రోజు చక్రస్నానం కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి.

# 32వేల కోట్ల విలువైన ప్రభుత్వ బాండ్లను వేలం వేయనున్న ఆర్బీఐ


**రూ. 32,000 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీల విక్రయానికి ప్రకటన**

**జనవరి 2న ఆర్బీఐ ఆధ్వర్యంలో జరగనున్న వేలం**

**అవసరమైతే మరో రూ. 2,000 కోట్లు అదనంగా సమీకరించే అవకాశం**

**చిన్న ఇన్వెస్టర్ల కోసం 5 శాతం కోటా కేటాయింపు**

**ప్రభుత్వ ఖర్చుల కోసం నిధులు సేకరించడమే లక్ష్యం**




దేశీయ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా రూ. 32,000 కోట్ల విలువైన ప్రభుత్వ సెక్యూరిటీలను విక్రయించనున్నట్లు సోమవారం ప్రకటించింది. 6.48 శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2035 రీ-ఇష్యూ కింద ఈ అమ్మకాలు జరపనున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ముంబై కార్యాలయం ఆధ్వర్యంలో జనవరి 2న ఈ వేలం జరగనుంది. మల్టిపుల్ ప్రైస్ విధానంలో ఈ వేలాన్ని నిర్వహిస్తారు. ఈ సెక్యూరిటీపై మరో రూ. 2,000 కోట్ల వరకు అదనపు సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకునే వెసులుబాటు ప్రభుత్వానికి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ వేలంలో పాల్గొనేవారు ఆర్బీఐ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈ-కుబేర్) ప్లాట్‌ఫామ్ ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో బిడ్లను దాఖలు చేయాలి. నాన్-కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30 నుంచి 11:00 గంటల మధ్య, కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30 నుంచి 11:30 గంటల మధ్య సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన వ్యక్తులు, సంస్థల కోసం మొత్తం నోటిఫైడ్ మొత్తంలో 5 శాతం నాన్-కాంపిటీటివ్ బిడ్డింగ్ కింద కేటాయించారు. సాధారణంగా ప్రభుత్వాలు తమ బడ్జెట్ లోటును భర్తీ చేసుకోవడానికి, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల వంటి ప్రజా ఖర్చులకు నిధులు సమీకరించడానికే ఇలా బాండ్లను విక్రయిస్తాయి. వేలం ఫలితాలను జనవరి 2న ప్రకటిస్తారు. విజయవంతమైన బిడ్డర్లు జనవరి 5న చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ హామీ ఉండటంతో ఈ బాండ్లను సురక్షితమైన, తక్కువ రిస్క్ ఉన్న పెట్టుబడులుగా పరిగణిస్తారు.

# ఆరోగ్యం ఎలా ఉంది?

దాఖలాలు లేవు. సభా సంప్రదాయాలను పక్కనపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న ఈ చర్య శాసనసభలో కొత్త రాజకీయ సంస్కృతికి నాంది పలికిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ విపక్ష నేతలతో ఇలాంటి ఆత్మీయత కనిపించలేదన్న విషయాన్ని కూడా రాజకీయ పరిశీలకులు గుర్తుచేస్తున్నారు.

**కేసీఆర్ 7 నిమిషాలే సభలో**

శాసనసభకు వస్తారా? రారా? అన్న చర్చలకు తెరదించుతూ కేసీఆర్ సోమవారం సభకు హాజరయ్యారు. అయితే, ఆయన కేవలం ఏడు నిమిషాలే సభలో ఉండి బయటకు వెళ్లిపోయారు. స్పీకర్ సంతాప తీర్మానంపై మాట్లాడుతున్న సమయంలోనే 10:36 గంటలకు సభను వీడారు. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొద్దిసేపటి తర్వాత 10:40 గంటలకు సభ నుంచి వెళ్లారు.

**"ఎందుకు వెళ్లిపోయారో కేసీఆర్‌నే అడగండి"**

కేసీఆర్ సభ నుంచి త్వరగా వెళ్లిపోవడంపై ప్రశ్నించగా, "అది ఆయన్నే అడగాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇద్దరూ ఏం మాట్లాడుకున్నారన్న ప్రశ్నకు "అది మీకు ఎలా చెబుతాం?" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. తాము ప్రతి సభ్యుడినీ గౌరవిస్తామని, అదే రాజకీయ సంప్రదాయమని సీఎం పేర్కొన్నారు. అలాగే పార్లమెంటు తరహాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కలిపి అసెంబ్లీ లాబీలో సెంట్రల్ హాల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో ప్రజాప్రతినిధులందరికీ ప్రవేశం ఉంటుందని వెల్లడించారు.

# ఎదురుదాడికి సిద్ధం కండి

జరగనివ్వకూడదు. బీఆర్ఎస్ అబద్ధాలను వాస్తవాలు, లెక్కలతో తిప్పికొట్టాలి" అని సీఎం సూచించినట్టు సమాచారం. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులను ఎలా నిర్లక్ష్యం చేసిందో అసెంబ్లీలోనూ, ప్రజల్లోనూ స్పష్టంగా వివరించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్లలో 7.1 టీఎంసీలే సరిపోతాయని బీఆర్ఎస్ ఎలా పేర్కొందో ప్రశ్నించాలని, కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, బీమా వంటి ప్రాజెక్టులను పూర్తిచేయకుండా పాలమూరుపై కక్షపూరితంగా వ్యవహరించిన తీరును ఎండగట్టాలని సూచించారు. ప్రతిపక్షాలు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ పేరుతో సానుభూతి సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాయని, "మాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు" అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే ఈ డిమాండ్లు చేస్తున్నాయని సీఎం వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఈ వ్యూహాన్ని ముందే అర్థం చేసుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే తన శాఖకు సంబంధించిన అంశాలపై పూర్తిస్థాయి నోట్స్‌తో సిద్ధంగా ఉండాలని, అడిగే ప్రతి ప్రశ్నకూ అధికారికంగా, గణాంకాలతో సమాధానం ఇవ్వాలని సూచించారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని, 2వ తేదీ నుంచి జరిగే సమావేశాలకు ఎవరూ గైర్హాజరు కాకుండా విప్‌లు సమన్వయం చేయాలని ఆదేశించారు. కృష్ణా జలాలపై చర్చ జరగనున్న నేపథ్యంలో నది పరీవాహక ప్రాంత ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సిద్ధం కావాలని సీఎం స్పష్టం చేశారు.

## మీసాలు పెంచడం సులువు.. పాలన చేయడమే కష్టం: కేటీఆర్

నీళ్లపై చర్చకు సిద్ధమవుతున్నారని ఎద్దేవా చేశారు. నదులు, బేసిన్లపై అవగాహన లేని వారు చర్చలు కోరడం హాస్యాస్పదమన్నారు. మేడిగడ్డ బరాజ్ ఘటనపై ఇంజనీర్లు ఫిర్యాదు చేసినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నిఘా వ్యవస్థ విషయంలోనూ సీఎం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని చెప్పగలరా అని ప్రశ్నిస్తూ, సిట్‌లు, విచారణలతో ఇప్పటివరకు ఒక్క ఆరోపణైనా నిరూపితమైందా అని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని విమర్శించారు. పార్టీ నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తిరిగి అవకాశం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు సత్తా చాటారని, అందుకే కాంగ్రెస్ మున్సిపల్ ఎన్నికలకు భయపడుతోందని వ్యాఖ్యానించారు.

## 5 డీఏలు పెండింగ్‌లోనే ఉన్నాయి

ఉద్యోగులు రిటైర్ అయినప్పుడు అందరికీ సమయానికి నిధులు విడుదల చేశామని గుర్తు చేశారు. అక్టోబర్ 2024లో రిటైరైన సిద్దిపేటకు చెందిన జేడీ వెటర్నరీ డాక్టర్ జగత్‌కుమార్‌రెడ్డికి ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా అందలేదని చెప్పారు. ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించినా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు గడిచినా ఎలాంటి పురోగతి చూపలేదని విమర్శించారు. సీపీఎస్ కింద ప్రభుత్వం చెల్లించాల్సిన కంట్రిబ్యూషన్లను దారి మళ్లించడం వల్ల దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందన్నారు. పోలీసు శాఖలో ఐదు సరెండర్ లీవులు పెండింగ్‌లో ఉన్నాయని, టీఏ, డీఏలు, స్టేషన్ అలవెన్సులు సకాలంలో అందడం లేదని పేర్కొన్నారు. జీరో అవర్‌లో సభ్యులు అడిగే ప్రశ్నలకు రాతపూర్వక సమాధానాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యోగులు, పింఛన్‌దారులకు న్యాయం చేయాలని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కోరారు. అయితే దీనిపై స్పందించిన శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, హరీశ్‌రావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు జీతాలు కూడా నెలలో 20వ తేదీ దాటాక ఇచ్చే పరిస్థితి ఉండేదని అన్నారు. జీపీఎఫ్, రిటైర్డ్ బెనిఫిట్స్‌కు సంబంధించి సమగ్ర విధానం రూపొందించి అందరికీ మేలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## బీఆర్ఎస్ చేతకానితనంతోనే రాష్ట్రానికి నష్టం: మంత్రి ఉత్తమ్

స్పష్టం చేశారు. వాస్తవానికి 90 టీఎంసీలలో 45 టీఎంసీలు కృష్ణా నుంచి, మరో 45 టీఎంసీలు గోదావరి నుంచి తీసుకోవాలన్న నిర్ణయాన్ని 2022 ఆగస్టు 18న అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే జీవో ద్వారా తీసుకుందని గుర్తు చేశారు. అయితే గోదావరి జలాలకు సంబంధించిన అంశం ట్రిబ్యునల్ పరిధిలో ఉండటంతో, కేంద్ర జల సంఘం తుది కేటాయింపులపై అభ్యంతరం వ్యక్తం చేసిందని వివరించారు. ఈ నేపథ్యంలో మొదటి దశలో ఎలాంటి న్యాయపరమైన అడ్డంకులు లేని 45 టీఎంసీల కృష్ణా జలాలను కేటాయించాలని మాత్రమే తాము కోరామని, మొత్తం కేటాయింపులను తగ్గించాలని ఎక్కడా అడగలేదని ఉత్తమ్ స్పష్టం చేశారు. నీటి కేటాయింపులు తగ్గించే కాగితంపై మంత్రిగా తానెందుకు సంతకం చేస్తానని ప్రశ్నించారు. కానీ, హరీశ్‌రావు మాత్రం తమ లేఖలో తనకు అనుకూలంగా ఉన్న వాక్యాలను మాత్రమే చదివి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్టును తాగునీటి అవసరాల కోసమే కడుతున్నామని చెప్పి సుప్రీంకోర్టుకు 7.15 టీఎంసీలే సరిపోతాయని వివరించినది ఎవరో బీఆర్ఎస్‌నే సమాధానం చెప్పాలన్నారు. ప్రాజెక్టు సోర్సును జూరాల నుంచి శ్రీశైలంకు మార్చి అంతర్రాష్ట్ర వివాదాల్లోకి నెట్టింది ఎవరో వెల్లడించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరానికి సామర్థ్యం పెంచి, పాలమూరుకు తగ్గించిన నిర్ణయాలు కూడా బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని గుర్తు చేశారు. గత రెండేళ్లలో తట్టెడు మట్టి కూడా తీయలేదన్న ఆరోపణలను ఉత్తమ్ ఖండించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.7 వేల కోట్ల వ్యయంతో 67 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి పనులు, 7 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేశామని తెలిపారు. 9 కిలోమీటర్ల మేర కాల్వల తవ్వకాలు పూర్తయ్యాయని, నార్లాపూర్%-%ఏదులకు నీటి సోర్సును కూడా తామే గుర్తించామని స్పష్టం చేశారు.

# ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులకు నిఫ్ట్ స్కాలర్‌షిప్ పరీక్ష

హైదరాబాద్, డిసెంబర్ 29: హైదరాబాద్ లోని దిల్ సుఖ్‌నగర్ మరియు కూకట్‌పల్లిలో ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ (నిఫ్ట్), 2026 విద్యా సంవత్సరం కోసం ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఉద్యోగ ఆధారిత డిప్లొమా మరియు పీజీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి స్కాలర్‌షిప్ పరీక్షను ప్రకటించింది. ప్రతిభావంతులైన విద్యార్థులు ఫ్యాషన్ పరిశ్రమలో కెరీర్‌ను కొనసాగించేలా ప్రోత్సహించడానికి నిఫ్ట్ వార్షిక చొరవలో భాగంగా, స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా నిఫ్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి కన్నెబోయిన గీతా యాదవ్ మాట్లాడుతూ.. ఫ్యాషన్ పరిశ్రమ వేగవంతమైన మార్పులు మరియు నిరంతర వృద్ధిని చూస్తోందని, దీనివల్ల గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఫ్యాషన్ బోటిక్‌లకు డిమాండ్ పెరిగిందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న జీవనశైలి మరియు యువత మరియు మహిళల్లో ఫ్యాషన్ పట్ల పెరుగుతున్న ఆసక్తి ఈ ధోరణికి కారణమని ఆమె అన్నారు. ప్రతి వేడుకలోనూ దుస్తులు మరియు స్టైలింగ్ సామాజిక స్థితికి చిహ్నంగా ఎక్కువగా చూడబడుతున్నందున, ఫ్యాషన్ రంగం అతిపెద్ద ప్రపంచ పరిశ్రమలలో ఒకటిగా ఉద్భవించిందన్నారు. ఫ్యాషన్ పరిశ్రమ మహిళలకు కార్పొరేట్ రంగంతో పోల్చదగిన అద్భుతమైన స్వయం ఉపాధి మరియు ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని ఆమె మరింత హైలైట్ చేశారు. చాలా మంది మహిళలు, ఐటీ మరియు కార్పొరేట్ సంస్థలలో పనిచేస్తున్నప్పుడు, పని –జీవిత సమతుల్య సవాళ్లను ఎదుర్కొంటారు, ఇది ఫ్యాషన్ డిజైనింగ్ వంటి సృజనాత్మక మరియు సౌకర్యవంతమైన కెరీర్ ఎంపికలను ఎంచుకోవడానికి వారిని ప్రేరేపిస్తుంది. నిఫ్ట్ యొక్క లక్ష్యం మధ్యతరగతి విద్యార్థులను ప్రొఫెషనల్ ఫ్యాషన్ డిజైనర్లుగా పెంచడం, తద్వారా మహిళా సాధికారతకు దోహదపడటం అని శ్రీమతి గీతా యాదవ్ నొక్కి చెప్పారు. ప్రపంచీకరణ ఫ్యాషన్ రంగంలో విస్తారమైన అవకాశాలను తెరిచిందని, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఉపాధి అవకాశాలను పెంచడానికి నైపుణ్య అభివృద్ధి కోర్సులను ప్రోత్సహిస్తాయని కూడా ఆమె పేర్కొన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ లేదా పోస్ట్–గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హతగల అభ్యర్థులు – ముఖ్యంగా యువతులు మరియు ఔత్సాహిక డిజైనర్లు – ఫ్యాషన్ ప్రపంచంలో అవకాశాలను దరఖాస్తు చేసుకోవడానికి మరియు సద్వినియోగం చేసుకోవడానికి ప్రోత్సహించబడ్డారు. స్కాలర్‌షిప్ పరీక్ష జనవరి 4, 2026న జరుగుతుంది. మరిన్ని వివరాల కోసం, అభ్యర్థులు www.nifdindia.inని సందర్శించవచ్చు లేదా 9030610033 / 9030610055 నంబర్‌లను సంప్రదించవచ్చు.



# క్రీడాకారులకు అండగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### జాతీయస్థాయి కోకో క్రీడలలో పాల్గొంటున్న తెలంగాణ జూనియర్ జట్టుకు సొంత నిధులచే ట్రాక్ సూట్ల పంపిణీ

పటాన్చెరు : క్రీడాకారులకు అండగా నిలుస్తూ క్రీడలపై తనకున్న మమకారాన్ని చాటుకుంటున్నారు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. త్వరలో కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా జరగనున్న జాతీయస్థాయి కోకో జూనియర్స్ పోటీలకు హాజరవుతున్న తెలంగాణ జట్టుకు లక్ష రూపాయలు సొంత నిధులచే 30 ట్రాక్ సూట్లను అందించారు. సోమవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు ట్రాక్ సూట్లను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోకో జూనియర్స్ జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి మెరుగైన ప్రదర్శనలతో జాతీయస్థాయి క్రీడలకు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ క్రీడలకు కేంద్రంగా పటాన్చెరుని తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోకో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు హరి కిషన్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్పై విద్యా చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# 3న మహిళలకు బైక్‌ట్యాక్సీ, ఈ-ఆటో జాబ్‌మేళా

హైదరాబాద్: నగర మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ మహిళా భద్రతా విభాగం, హైదరాబాద్ పోలీసులు సంయుక్తంగా డ్రైవర్ ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్టు నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ సోమవారం తెలిపారు. స్వయంగా ఎదగాలనే ఆలోచనతో ఉన్న నారీమణులకు భద్రత, ఆర్థిక స్వావలంబన కల్పించాలనే సంకల్పంతో బైక్‌ట్యాక్సీ, ఈ–ఆటోడ్రైవింగ్‌లో శిక్షణనివ్వనున్నారు.

అర్హులు ఎవరంటే: హైదరాబాద్‌కు చెందిన 21–45 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు
ఆధార్‌కార్డు తప్పనిసరి, డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే తీసుకెళ్లండి
వేదిక: పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ) అంబర్‌పేట్, హైదరాబాద్
సమయం: జనవరి 3, ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు
రిజిస్ట్రేషన్ వివరాలకు : 89788 62299
జాబ్‌మేళాలో... బైక్స్, స్కూటర్స్, ఈ–ఆటో డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ
మహిళా శిక్షకులతో శిక్షణ కార్యక్రమాలు, భద్రతా సూత్రాలు, శిక్షణానంతరం డ్రైవింగ్‌లైసెన్స్ అందిస్తారు
100శాతం జాబ్ ప్లేస్‌మెంట్, 3 నెలలు మెంటర్‌షిప్‌ంకౌన్సెలింగ్



# హెచ్‌ఎం డబ్ల్యూ ఎస్ మేనేజర్ కి వినతి పత్రం అందించిన ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం హెచ్ ఏ ఎల్ మరియు ఇతరి కాలనీలకు సంబంధించిన మంచినీటి పై మరియు డ్రైనేజీల సమస్యలు ఉన్న వీటిని తక్షణమే ప్రాబ్లం క్లియర్ చేయమని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ మేనేజర్ కి ఫాక్స్ డైరెక్టర్ పురుష శ్రీనివాస్ యాదవ్ వినతి పత్రం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మెట్టుగూడ ప్రెసిడెంట్ పి గోపాల్ యాదవ్, సమ్మయ్య గణేష్, ఆదర్శ నగర్ ప్రెసిడెంట్ ఎస్ గోపాల్ యాదవ్, జహీరుద్దీన్ నాగేందర్, ఈశ్వర్ రెడ్డి జయరాం, నరేందర్ వెంకటేష్ మాధవి హరీష్ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.



# బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వాగతం పలికిన పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(వాయిస్ టుడే): తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా శాసనసభకు హాజరైన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆత్మీయంగా స్వాగతం పలికారు.



# మెట్టుకాన్ గూడలో సమస్యలపై పాదయాత్ర చేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలో ప్రాగ టూల్స్ లో మరియు మెట్టుకాన్ గూడ లో సమస్యలపై పాదయాత్ర చేసిన బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గురుస్వామి తదితర నాయకులు కాలనీ సభ్యులు.



# పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 29(వాయిస్ టుడే): ఎచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో మరియు ప్రభుత్వం స్పెషలిటీ ఆసుపత్రి ఏర్పాటు చెయ్యాలని కోరుతూ నేడు జగతగిరిగుట్ట సిపిఐ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం, ఇమామ్ లకు దండలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ ఎమ్ టి ఖాళీ స్థలంలో బస్సు డిపో ఆసుపత్రి నిర్మాణం చేస్తామని అప్పటి టి ఆర్ ఎస్ ఇప్పటి కాంగ్రెస్ ఇక్కడి ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఎన్నికల్లో హామీలు ఇచ్చి ఓట్లు వెయ్యించుకొని గెలిచి ఇప్పుడు వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వాటిని సాదించుకోవడం కోసం సిపిఐ గా అనేక సార్లు ధర్నాలు, దీక్షలు,మంత్రి ని కలవడం జరిగిందని ఆసుపత్రి కోసం 25 ఎకరాలు సాధించుకున్నామని, సాధించిన వాటిని కూడా పట్టించుకోక పోవడం దారుణమాని ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు సిపిఐ తో కలిసి పోరాటాలు చెయ్యాలని కోరారు. ఈ నిరాహార దీక్షలకు స్థానికులు తమ మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి స్వామి,సహాయం కార్యదర్శులు హరినాథ్,రాములు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి సహాదేవ్ రెడ్డి,యువజన సంఘం అధ్యక్షులు సంతోష్,ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ చారీ,సిపిఐ నాయకులు నగేష్ చారీ,బాబు,నారాయణ మేస్త్రి,నర్సియ్య,మహముద తదితరులు పాల్గొన్నారు.

# ప్రఖ్యాత భారతీయ జీవిత బీమా ఏజెంట్ కౌటికె విఠల్



తన విలువైన పాలసీదారుడి జన్మదినోత్సవాన్ని వెయ్యి మంది అన్నార్తులకు సహపంక్తి భోజనంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మానేపల్లి జ్యువెలర్స్ అధినేత, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణకర్త మానేపల్లి మురళీకృష్ణ జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా. మానేపల్లి మురళీకృష్ణ సమీప బంధువైన బుక్క శ్రీనివాస్ ప్రియా గోల్డ్ ఆయిల్ యజమాని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ యొక్క గ్లోబల్ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తున్న రిబ్బన్ కట్ చేసి జన్మదినోత్సవ కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):– తెలంగాణ రాష్ట్ర 7వ అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇతర మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్నారు.

# అసెంబ్లీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆలేరు నియోజకవర్గం విస్తీర్ణం పరంగా విశాలంగా ఉండడంతో పాటు, జనాభా పరంగా కూడా రాష్ట్రంలో పెద్ద నియోజకవర్గాల్లో ఒకటిగా ఉందన్నారు.గత 20 సంవత్సరాలుగా ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌పై ప్రజలు, ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాలు,అనేక ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు.ప్రజల భావోద్వేగం, పరిపాలనా అవసరం దృష్ట్యా ఆలేరు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరారు..విస్తారమైన గ్రామాల పరిధి కలిగి, జనాభా అధికంగా ఉన్న రఘునాథపురం గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పెద్ద గ్రామాలకు దూర ప్రాంతంలో ఉన్న ఆమ్లెట్ గ్రామాలకు రేషన్ సౌకర్యం అందుబాటులో లేక ప్రజలు,వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంగా కొత్త రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని కోరారు.లేదంటే డీలర్ ఆధ్వర్యంలో పంపిణీ కేంద్రాలు ప్రారంభించడం వంటి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆలేరు ప్రజల చిరకాల కోరిక అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జరిగితే, అది ప్రజల అభివృద్ధి ప్రయాణానికి పెద్ద మైలురాయిగా నిలుస్తుందన్నారు.గౌరవ ముఖ్యమంత్రివర్యులు,మంత్రులు ఈ అభ్యర్థనను సానుకూలంగా పరిగణించి తక్షణ నిర్ణయం తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నామన్నారు.

# మీ పదేండ్ల పాలన..మా రెండు ఏండ్ల పాలనపై చర్చకు సిద్ధమా..ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్ వక్ర బుద్ది ఇంకా మారలేదు

### అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):– అసెంబ్లీ మీడియా పాయింట్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడారు..కేసీఆర్ అటెండెన్స్ కోసం వస్తున్నాడా?.సభ్యత్వం రద్దు అవుతుందని వస్తున్నాడా?.కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రం గా మార్చిండు. మీ మోసాలను అసెంబ్లీ లో చర్చిద్దాం.కేసీఆర్ చిల్లర మల్లర మాటలు మాట్లాడుతుండు..అసెంబ్లీ లో చర్చలకు సిద్ధం అన్ని విషయాలపై చర్చలకు కేసీఆర్ ఉండాలి. కృష్ణా జలాలు 299 టిఎంసి చాలు అని కేసీఆర్ సంతకాలు పెట్టిన ఫైల్ మా దగ్గర ఉంది. మీ పదేండ్లు మా రెండు ఏండ్ల పాలనపై చర్చకు సిద్ధమా..ప్రజలు ఛీకొట్టినా కేసీఆర్ వక్ర బుద్ధి ఇంకా మారలేదు..పార్టీ పిరాయించింది మీ హయాంలో ఎమ్మెల్యేల గురించి కేసీఆర్ మాట్లాడుతుంటే నవ్వు వస్తుంది.పార్టీ పిరాయిములకు పెద్దన్న కేసీఆర్,హరీష్ రావు సంతలో పశువులను కొన్నట్లు కేసీఆర్ ఎమ్మెల్యేలను కొన్నాడు.గ్రామాలలో చిల్లర భాషాలగా కేసీఆర్, కేటిఆర్ మార్చుతున్నారు.మీ పది ఏండ్ల పాలనలో రైతన్నలు, యువకులు మోసపోయారు ఆత్మహత్య లు చేసుకున్నారు..ఆరోజు సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ అదే సెంటిమెంట్ తో అధికారంలోకి రావాలని చూస్తుండు.సర్పంచ్ ఎన్నికల్లో సరిగా సీట్లు రాలేదని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తుండు మీరు ధనిక రాష్ట్రం లో చేయని పనులను సీఎం రేవంత్ రెడ్డి చేస్తుండు..కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర నిర్వహించి సభామర్యాదలు కాపాడాలి..సర్పంచ్ ఏన్నికల్లో మూడో వంతు కాంగ్రెస్ గెలిచింది.బిఅరెస్ హయాంలో ప్రభుత్వం లో నిధులు లేక సర్పంచులు ఆత్మహత్య లు చేసుకున్నారు.

# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని వైకుంఠ ద్వారా దర్శనం చేసుకోనున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని వైకుంఠ ద్వారా దర్శనం చేసుకోనున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.రేపు ఉదయం 5 గంటలకు యాదగిరిగుట్ట ఆలయంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి వేడుకల్లో బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా పాల్గొంటారు. ఈ సందర్భంగా 5 గంటల 30 నిమిషాలకు వైకుంఠ ద్వారం నుండి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.భక్తులందరూ ఈ వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# భువనగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్.. కటింగ్ చేసిన రోడ్లను సిసి రోడ్లు ప్యాచ్ వర్క్ చేయకపోవడం బాధాకరం

### –బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):– బోనగిరి పట్టణంలో జరుగుతున్నటువంటి అవకతవకల మీద ప్రజా సమస్యల మీద ముఖ్యంగా భువనగిరి హౌసింగ్ బోర్డ్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అయిన తర్వాత కటింగ్ చేసిన రోడ్లను సిసి రోడ్లుగా ప్యాచ్ వర్క్ చేయకపోవడం మూలన చాలా ఇబ్బందులకు ప్రజలు గురవుతున్నారని ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది. అలాగే 2018లో మా హయాంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ 12 లక్షల రూపాయలచే నిర్మించబడ్డ ఓపెన్ జిమ్ అస్తవ్యస్తంగా తయారైంది అట్టి పరికరాలన్నీ పాడు అయినవి కావున వెంటనే వాటిని రిపేర్ చేయవలసిందిగా కోరడం జరిగింది



అలాగే సర్దార్ పటేల్ పార్క్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో పెద్ద పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి పార్కు పూర్తిగా ఎండిపోయి పిల్లలకు ఆళ్ల దగ్గరమైన వాతావరణం లేకుండా తయారైంది అందులో వెంటనే చెట్లని పెంచి గడ్డిని పెంచి శోభాయ మానంగా తయారు చేయాలని కోరడం జరిగింది. ఇట్టి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రెండు మూడు రోజుల్లో మున్సిపల్ ఆఫీసును ప్రజలచే ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం భువనగిరి బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, నల్ల మాస్ వెంకటేష్, మాజీ కౌన్సిలర్ నరసింహ చారి , అశోక్, పట్టణ యువమోర్చా అధ్యక్షులు కోటేష్, రత్నపురం శ్రీశైలం, సంతు, మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన MDR ఫౌండేషన్

### ఆర్థిక సహకారం అందజేసిన మాజ్రి BRS పార్టీ నాయకులు ప్రిథ్వీరాజ్



పటాన్‌చెరు పట్టణ పరిధిలోని టాటా మోటార్స్ సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడు పడి ఉండటం చూసిన స్థానికులు 108 సాయంతో ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మరణించిన ఆ వృద్ధుడికి కుటుంబ సభ్యులు ఎవరూ లేని పరిస్థితిలో అంత్యక్రియల నిర్వహణకు MDR ఫౌండేషన్ ను సంప్రదించారు. సమాజసేవలో ఎప్పుడూ ముందుండే MDR ఫౌండేషన్ ఎంతోమంది అనాధులకు కుటుంబంగా నిలుస్తూ ఈ వృద్ధుడిని తమ కుటుంబ సభ్యుడిగా భావించి, MDR ఫౌండేషన్ సహకారంతో అంత్యక్రియలు నిర్వహించింది.

## శ్రీ అలవేలుమంగా పద్మావతి సహిత శ్రీనివాసుని దర్శనం



మంగళవారం నాడు వైకుంఠ (ముక్కోటి ) ఏకాదశి సందర్భంగా శ్రీ అలవేలుమంగా పద్మావతి సహిత శ్రీనివాస క్షేత్రం కమలంపేట లొ ఉదయం 3.30 స్వామి వారికి అభిషేకం. 6 గం వైకుంఠ ద్వారా ప్రవేశం తదుపరి లక్ష తులసి దళార్చన మంగళహారతి తదనంతరం స్వామి వారి దర్శనం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కృపకు పాత్రులు కావాలని ఆలయకులు జయంత్ శర్మ తెలిపారు.

## మానేపల్లి జ్యువెలర్స్ అధినేత జన్మదిన వేడుకలు



హైద్రాబాద్ (వాయిస్ టుడే):ప్రముఖ వ్యాపార వేత్త మానేపల్లి జ్యువలర్స్ అధినేత మానేపల్లి మురళీ కృష్ణ జన్మ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా భారతీయ జీవిత బీమా ఏజెంట్ కౌటికే విటల్ హైదరాబాదులోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో అన్న సంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకంటే ముందు కేక్ ను కట్ చేసి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీకృష్ణ, ప్రియా గోల్డ్ యాజమాని బుక్క శ్రీనివాస్ హాజరై అన్న సంతర్పణం ప్రారంభించారు. ఈ సందర్భంగా బొక్క శ్రీనివాస్ కౌటికే విటల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా తమరు సంపాదించిన దాంట్లో కొంతమేరకు దానం చేయాలి అని తెలిపారు. అడ్వకేట్ మడిపల్లి రవి మాట్లాడుతూ కౌటికె విటల్ తమ పాలసీదారులకు విశేష సేవలు అందిస్తున్నారు. తమ పాలసీదారుల జన్మదినోత్సవాలను పురస్కరించుకొని క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రోగులకు అన్న సంతర్పణం చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. భారతదేశంలో 26 జీవిత బీమా కంపెనీలలో ఇలాంటి సంప్రదాయం ఎక్కడా లేదు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్

రామకృష్ణాపూర్ డిసెంబర్ 29 (వాయిస్ టుడే): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంతి ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనవరి 18న ఖమ్మంలో జరగనున్న శతజయంతి ఉత్సవాల ముగింపు మహాసభకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సుమారు 40 దేశాల నుంచి ప్రతినిధులు, దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఈ సభకు తరలివస్తారని పేర్కొన్నారు. వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ తన శతజయంతి ఉత్సవాల ముగింపు సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుందని తెలిపారు. ముగింపు సభకు సన్నాహకంగా మంచిర్యాల జిల్లాలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

జనవరి 3 నుంచి 9 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ప్రచార జాతాలు నిర్వహించనున్నట్లు, జనవరి 10న రామకృష్ణాపూర్‌లో జిల్లా స్థాయి శతజయంతి ఉత్సవాల బహిరంగ సభను వేలాది మందితో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కమ్యూనిస్టుల పాత్ర చరిత్రలో మరచిపోలేనిదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేదలు, కార్మికులు, కర్షకుల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఖమ్మంలో జరిగే మహాసభ ద్వారా భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రజలు, పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు ఆర్థికంగా, సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు మామిడి గోపి, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, మిట్టపల్లి పౌల్, కాదండి సాంబయ్య, ఎగుడమొండి, తదితరులు పాల్గొన్నారు.






# కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్‌లో..
# అంగరంగవైభవంగా 9వ రోజు పత్రీజీ ధ్యాన మహాయాగం

### ధ్యాన సాధనయే భక్తి యోగం
### బ్రహ్మర్షి పితామహ పత్రీజీ

హైదరాబాద్, డిసెంబర్ 29: పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ వీడియా సందేశంలో భక్తి అనే అంశం గురించి ధ్యానులకు చక్కటి జ్ఞానాన్ని అందించారు. మీరాదేవికి కృష్ణుడి మీద భక్తి అని, సంగీతప్రియులకు సంగీతం పట్ల, ఆదిశంకరాచార్యులకు ఆత్మజ్ఞానం మీద, గౌతమ బుద్ధుడికి ధ్యానం మీద , పిరమిడ మాస్టర్లకు ధ్యాన ప్రచారం మీద భక్తి అని తెలిపారు. భక్తి విశేషం అన్ని చోట్ల ఉందన్నారు. భక్తి అంటే సమర్పణ అని తెలియజేసారు. మనసొంత స్వరూపంతో అనుసంధానం కావడమే భక్తి అని వివరించారు. భక్తి అంటే మనగురించి మనం తెలుసుకోవడం, నేను అంటే ఏమిటీ, నా స్వస్వరూపం ఏమిటీ? దానికి ఎలా చేరుకోవాలి అని తెలుసుకోవడం అని చెప్పారు. పీఎస్ఎస్ఎం కూడా ఇదే చెబుతుందన్నారు. ధ్యాన సాధనయే భక్తి యోగమని, ధ్యాన సాధన కాకుండా భక్తి యోగం ఎక్కడా లేదని స్పష్టం చేసారు. శ్రీకృష్ణుడు కూడ భగవద్గీతలో అర్జునుడితో నీతో నీవు గడుపు, యోగివికా, ధ్యాన సాధన చేయి అని బోధించారని చెప్పారు. పిరమిడ్ మాస్టర్లందరూ భక్తాగ్రసులన్నారు. అనాసాన సతి భక్తి యోగానికి దారి అని స్ఫష్టం చేసారు

### ఎలాంటి భయంలేకుండా జీవించాలి- పరిణిత పత్రి.

ధ్యానులు ఎలాంటి భయంలేకుండా జీవించాలన్నారు బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ. ప్రతి పిరమిడ్ మాస్టర్ నిర్భయంగా జీవిస్తారని తెలిపారు. ధ్యానం చేసే వారు నిర్భయంగా ఉంటారన్నారు.గతం నుంచి భయం పుడుతుందని చెప్పారు. మనం సన్మార్గంలో నడుస్తున్నప్పుడు విశ్వం తోడుగావుంటుందని, దేనికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. భయంతో ఒత్తిడి పెరిగి అనారోగ్య సమస్యలు వస్తాయని చెప్పారు ఆధ్యాత్మికంగా ఎదిగితే భయంపోతోందని చెప్పారు. అదేవిధంగా ధ్యానసాధనతో భయాలను తొలిగిపోతాయన్నారు. ధ్యానం బాగా చేసి ఆత్మశక్తిని పెంచుకోవాలని సూచించారు. ప్రకృతికి వ్యతిరేకంగా వెళ్లకుండా, చట్టాలకు వ్యతిరేకంగా వెళ్లకుండా మంచి మార్గంలో నడిస్తే దేనికి, ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసారు.

### బ్రహ్మర్షి పత్రీజీ ధ్యానాన్ని అందరికీ చేరువచేసేందుకు ఎన్నో త్యాగాలు చేసారు - పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్లహన్మంతరాజు

బ్రహ్మర్షి పత్రీజీ కి కృతజ్ఞతగా ప్రతి ఒక్కరికీ ధ్యానం నేర్పించాలని ధ్యానులకు,పిరమిడ్ మాస్టర్లకు సూచించారు పీఎంసీ ట్రస్ట్ చైర్మన్ దాట్ల హన్మంతరాజు. బ్రహ్మర్షి పత్రీజీ ఎంతో త్యాగం చేసి జీవితాంతం కృషి చేసి అందరికీ ధ్యానం అందించారని కొనియాడారు. కొత్తవారికి ధ్యానం నేర్పించి, పిరమిడ్ నిర్మాణం చేస్తున్నవారికి సహాయం చేసి, బ్రహ్మర్షి పత్రీజీకి కృతజ్ఞత తెలియజేయాలని కోరారు. ధ్యానం, సేవ రెండు ముఖ్యమైనవే అని స్పష్టం చేసారు. పత్రీజీ ధ్యాన మహాయాగం విజయవంతం చేసేందుకు హైదరాబాద్, భాగ్యనగర్ ట్రస్ట్ సభ్యులు గత కొద్ది నెలలుగా కఠోర శ్రమ చేస్తున్నారని ప్రశంసించారు.ఇంత గొప్ప కార్యక్రమానికి అన్నీ విధాలుగా చేయూత ఇవ్వాలని ధ్యానులను కోరారు. అన్నదానానికి మించిందిలేదని, అందరూ అన్నదానానికి తమ వంతు సహాయం అందించాలన్నారు. బ్రహ్మర్షి పత్రీజీ ఆశయాలైన ధ్యానజగత్, శాకాహారజగత్, పిరమిడ్ జగత్ ల కోసం ప్రతి ధ్యాని విశేష కృషి చేయాలని కోరారు.

## న్యూ ఇయర్ వేడుకలు శాంతియుతంగా జరుపుకుందాం: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ

**డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలుబీ**

**మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ , బైక్ రేసింగ్, ట్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ తొలగించి వాహనాలు నడుపుతే కఠిన చర్యలు.**

**డీజేలు, అధిక శబ్ద పరికరాలపై పూర్తి నిషేధం ఉల్లంఘిస్తే కేసులు తప్పవు**

**మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వాహనాల యజమానులపై, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం.**

**న్యూ ఇయర్ వేడుకల పేరుతో ప్రజా భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు.**



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఆనందో త్సాహాల మధ్య కుటుంబ సభ్యుల తో కలసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. డిసెంబర్ 31న పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించే ఏ కార్యక్రమమైనా తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకో వాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డీజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్‌లు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని హెచ్చరించారు. డిసెంబర్ 31న టపాసులు, మైకులు వినియోగించి ప్రజలను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటాం.జిల్లా వ్యాప్తం గా డీజే లు పూర్తిగా నిషేధం. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తే డీజేల ను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.మద్యం మత్తులో వాహనాలు నడపడం,ర్యాష్ డ్రైవింగ్, చేయడం వాహనాల సైలెన్సర్ తొలగించి శబ్ద కాలుష్యం సృష్టించిన,ట్రిబుల్ రైడింగ్ చేయడం లాంటి చర్యలకు పాల్పడితే కేసుల తో పాటు జైలు శిక్ష విధించబడు తుంది.ఇళ్లు, ప్రైవేట్ ఆస్తులు, వీధి దీపాల పై రాళ్లు వేయడం, ఆస్తుల ను ధ్వంసం చేయడం, మహిళల ను ఇబ్బంది పెట్టడం లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.నూతన సంవత్సర వేడుకల లో నిషేధిత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేస్తాం.

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే, వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తాం. వారి వల్ల ప్రమాదం జరిగితే సంరక్షకులపై కూడా చర్యలు తీసుకుంటాం.పై నిబం ధనల ఉల్లంఘనలపై ప్రజలు వెంటనే డయల్ 100 కు సమాచారం అందించా లని కోరారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు,యువత నూతన సంవత్సర వేడుకలను తమ కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.2026 సంవత్సరం లో ప్రజలందరికి మంచి కలగాలని ఆశిస్తూ, జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి.



## అమెరికాలో రోడ్డు ప్రమాదం..
### మహబూబాబాద్ జిల్లా విద్యార్థినుల మృతి పట్ల ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి

మహబూబాబాద్, డిసెంబర్ 28 : మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన ఇద్దరు యువతులు అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. గార్ల మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రం నిర్వాహకులు ప్రల్లఖండం వెంకట నాగేశ్వరరావు - శిరీష దంపతుల కుమార్తె మేఘన, అలాగే ముల్కనూరు ఉప సర్పంచ్ కడియాల కోటేశ్వరరావు %-% రేణుక దంపతుల చిన్న కుమార్తె భావనలు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లారు. క్రిస్మస్ సెలవుల సందర్భంగా స్నేహితులతో కలిసి విహారయాత్రకు వెళ్తుండగా, ఆదివారం సాయంత్రం (భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి) కాలిఫోర్నియాలోని బిషప్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వీరు దుర్మరణం పాలయ్యారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువతులు ఇలా అకాలంగా ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని ఎంపీ వద్దిరాజు తెలిపారు. తిరుపతిలో ఉన్న సమయంలో ఈ విషాదవార్త తెలియగానే ఆయన మేఘన తండ్రి నాగేశ్వరరావు, భావనలు తండ్రి కోటేశ్వరరావులకు ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. తల్లిదండ్రుల బాధ మాటలతో పూడ్చలేనిదని, ఈ విపత్కర సమయంలో ధైర్యంగా ఉండాలని ఎంపీ సూచించారు. మృతదేహాలను త్వరగా స్వస్థలానికి తీసుకురావడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని, సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ వద్దిరాజు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై జిల్లా వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతుండగా, మేఘన, భావనలు ఆత్మలకు శాంతి చేకూరాలని పలువురు నాయకులు, ప్రజలు సంతాపం తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 24 అర్జీలను, జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 16 ,జిల్లాపంచాయతీ 3 విద్యా శాఖ 2, మున్సిపాలిటీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఎంప్లాయిమెంట్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ



శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం మండల తాసిల్దార్, మండల స్పెషల్ ఆఫీసర్లు, తో సమీక్షిస్తూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ భారతిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులని పరిశీలించి, ఆయా మాడ్యూల్స్ లో భూములకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పక్కాగా పరిశీలన జరిపి అర్హులుగా నిర్ధారణ అయిన వారి దరఖాస్తులను ఆమోదించాలన్నారు. ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొనాలని, అవి భూభారతి మార్గదర్శకాలకు లోబడిఉండాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.అనంతరం గురుకులాల,వివిధ సొసైటీల రెసిడెన్షియల్ పాఠశాలలో బ్యాక్ లాగ్, కొత్త అడ్మిషన్ లకు సంబందించిన అర్హత పరీక్ష పోస్టర్ ని కలెక్టర్ లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మరపురాని నవ్వుల రేడు నేరెళ్ల వేణుమాధవ్

## రామా చంద్రమౌళికి నేరెళ్ల వేణుమాధవ్ స్మారక ప్రతిభా పురస్కారం

## ఘనంగా నేరెళ్ల వేణుమాధవ్ స్మారక ప్రతిభా పురస్కారాల కార్యక్రమం



హనుమకొండ, డిసెంబర్ 29: తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మిమిక్రీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో డాక్టర్ నేరెళ్ల వేణుమాధవ్ 94వ జయంతి, స్వరార్చన కార్యక్రమాన్ని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత అంపశయ్య నవీన్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. తొలుత నేరెళ్ల వేణుమాధవ్ ఘనంగా నిర్వహించారు. తొలుత హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని వేణుమాధవ్ కళాప్రాంగణంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజాకవి, ప్రముఖ గాయకుడు వరంగల్ శ్రీనివాస్, ప్రముఖ సినీ, మిమిక్రీ కళాకా రుడు ఫన్ స్టార్ శివారెడ్డి, జబర్దస్త్ ఫేమ్, సినీ నటుడు రాకింగ్ రాకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షురాలు నేరెళ్ల శోభావతి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ఉన్న కళ బయటికి తీసుకువచ్చేందుకు నేరెళ్ల వేణుమాధవ్ ఎంతో కృషి చేశారన్నారు. కల ఎవరి సొత్తు కాదని, ఎవరు నేర్చుకుంటే వారికి వస్తుందన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, కార్యదర్శి డాక్టర్ అంపశయ్య నవీన్ మాట్లాడుతూ.. వేణుమాధవ్ ప్రదర్శన ఇచ్చిన తర్వాత ప్రతి సారి ఎలా ఉంది అని అడిగేవారని, నేను బాగున్నది అని చెప్పేవాడిన్నారు. ఆయన్ను ప్రతిక్షణం గుర్తు చేసుకుంటున్నట్లు తెలిపారు. అత్యంత ఉన్నత శిఖరాలకు మిమిక్రీ కళను తీసుకెళ్లారని గుర్తుచేశారు. వివిధ ప్రముఖుల గొంతులను సహజంగా అనుకరిస్తూ, హాస్యంతో పాటు సందేశాత్మక అంశాలను కూడా అందిస్తూ మిమిక్రీ కళకు ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రేక్షకుల నుంచి విశేష స్పందన పొందిన బాలమురకృష్ణ, యువతకు ప్రేరణగా నిలిచి, భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ కవి, కథా రచయిత, నవలాకారులు ప్రొఫెసర్ రామాచంద్రమౌళికి నేరెళ్ల వేణుమా ధవ్ స్మారక ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్ర మంలో నేరెళ్ల శ్రీనాథ్, నేరెళ్ల రాధాకృష్ణ, సలహా మండలి సభ్యులు డాక్టర్ గిరిజామనోహార్ బాబు, వనం లక్ష్మీకాంతారావు, కొణతం కృష్ణ, పొట్లపల్లి శ్రీనివాసరావు తదితలు పాల్గొన్నారు.

మిమిక్రీతో ఆకట్టుకున్న ఫన్ స్టార్ శివారెడ్డి, జబర్దస్త్ ఫేం రాకేష్ ఫన్ స్టార్, సినీ నటులు శివారెడ్డి, జబర్దస్త్ ఫేం రాకేష్ వారి మిమిక్రీతో ప్రేక్షకులను మంత్రముగ్ధ లను చేసి అలరించారు. ఈ సందర్భంగా ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు అభిమానులు ఆసక్తి చూపించారు. అనంతరం నేరెళ్ల వేణుమాధవ్ శిష్యులు, ప్రముఖ మిమిక్రీ కళాకారుల ధ్వన్యను కరణతో అందరినీ అలరించారు. మిమిక్రీ కళాకారులు అంజన్కు మార్, రాజ్కుమార్, దామోదర్, రాజు, మక్సూద్, పరశురాము, సదా శివ, కిరణ్, మనోహార్, హన్మంతరావు, శ్రీను, వేణు, శ్రీనివాస్, రెహ మాన్, పరమేశ్, నారాయణ, జంగోజీ, శ్రీధర్, భాస్కర్, బాబర్, రామస్వామి, స్వామి, సత్యం, కృష్ణ, సుబ్రహ్మణ్యం, సాంబశివుడు, ఇందిర, నిజామాబాద్ శంకర్, బాబుమియా, మధు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌లకు సన్మానం

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల,పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని శివాజీ రెడ్డి గార్డెన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు ప్రజలకు సేవలందించాలని. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్,మాజీ సర్పంచ్ తంగెళ్ల రమేష్,నాయకులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,కొడిపెల్లి ఆంజనేయులు,కడకుంట్ల నరేష్,బొమ్మ కంటి నవీన్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు స్వామి రెడ్డి,మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ నాయక్,జిల్లా జనరల్ సెక్రటరీ షాకీర్, రాజశేఖర్,గంగాధర్,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ జలపతి,అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాజీవ్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగరాజు,మండల యూత్ ఉపాధ్యక్షులు సాగర్,సంతోష్,సుధాకర్,శివ, తదితరులు పాల్గొన్నారు.

## చండి పరివార్ ఆధ్వర్యంలో శాస్తా ప్రీతి మహెూత్సవం



రాయికల్ (వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని శ్రీ చెన్నకేశవ నాద పంచముఖ లింగేశ్వర స్వామి ఆలయ మంటప ఆవరణలో చండీ పరివార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల భక్తుల సహకారంతో అయ్యప్పకు ఇష్టమైన శాస్తా ప్రీతి మహెూత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారిని ఆంజనేయ స్వామి గుడి వద్ద నుండి పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వాములందరూ మంటపములోకి ఆహ్వా నించారు.. బ్రహ్మశ్రీ మునుగోటి సత్యనారాయణ శర్మ గురుత్వంలో ఉదయం ధ్వజారోహణం, గణపతి హెూమం, అష్ట శాస్త ఆరాధన మరియు సాయంత్రం స్వామివారి అభిషేకం మరియు మహా పడిపూజ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. మధ్యాహ్నం పూజ లో పాల్గొన్న స్వాములకు భక్తులకు అన్న ప్రసాదం మరియు సాయంత్రం అల్పా హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రముఖులు, స్వాములు, పరివార సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ప్రోటో కాల్ పోస్ట్ ఇవ్వాలి

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గాంధీభవన్ ఇంచార్జ్ కుమార్ రావు ను కలిసి వినతి పత్రం ఇచ్చినటీ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా, డిసెంబర్ 29: సిరిసిల్ల శాసన సభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గత 20 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్నారని ఆయన కు ఫోటో కాల్ పోస్ట్ ఇవ్వాలని తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ను కలవడానికి సిరిసిల్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయ కులు సోమవారం గాంధీభవన్ కు వచ్చారు,ఆ సమయంలో ఆయన లేక పోవడం నిజామాబాద్ కు వెళ్లిపోగా గాంధీ భవన్ ఇంచార్జ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కుమార్రావు ను కలిసి ఫోటో కాల్ పోస్టు ఇవ్వాలని వారు వినతి పత్రం అందజేశారు. గాంధీభవన్ ఎదుట సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం లోని తంగళ్ళపల్లి, సిరిసిల్ల, ఎల్లా రెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్ వీర్నపల్లి మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు నూతనం గా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా లలో పని చేస్తున్న నాయకులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ షేక్ సబేర బేగం గౌస్,మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీలో అధికారం లో ఉన్న లేకపోయినా పని చేస్తున్నామని సిరిసిల్ల ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తనయుడు కేటీఆర్ పై పోటీ చేసే సత్తా కలిగిన నాయకుడు కేకే మహేందర్ రెడ్డి అని అతనికి ప్రోటోకాల్ పోస్ట్ ఇచ్చినట్ల యితే కేకే మహేందర్ రెడ్డి ని సిరిసిల్ల నియోజకవర్గం నుండి 30 వేల మెజార్టీ తో గెలిపిస్తామని కేటీఆర్ ను చిత్తు చిత్తుగా ఓడిస్తామని వారు ప్రకటిం చారు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం లో మరింత బలపడాలంటే కేకే మహేందర్ రెడ్డి కి ఫోటో కాల్ పోస్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు , సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ పరిధిలో కేటీఆర్ అధికార బలంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల స్థాయి నాయకులపై పోలీసులతో అనేక అక్రమ కేసులు బనాయించారని గత పది సంవత్సరాలుగా ఆ కేసుల విషయంలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఆర్థికంగా నష్ట పోతున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసుల పై న్యాయ సలహా తీసుకొని కొట్టి వేయించాలని వారు కోరారు, ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చక్రధర్ రెడ్డి,ఏ ఏం సి చైర్మన్లు షేక్ సాభేరా బేగం, స్వరూప రెడ్డి, తలారి రాణి నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రామ్ రెడ్డి, భూక్య రామ్ రెడ్డి, మాజీ చైర్మన్ రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, మిర్యాలకర్ శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణ పురం సర్పంచ్ దొమ్మాటి నరసయ్య, ఎల్లారెడ్డిపేట , వీర్నపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి భూత శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి కదిరే శ్రీనివాస్ గౌడ్, షకీల్, ఏఎంసీ పాలకవర్గం నూతనంగా ఎన్నికైన సర్పంచులు వార్డు ఉప సర్పంచులు వార్డు సభ్యులు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో నుంచి సుమారు 400 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి



వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) డిసెంబర్ 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో సోమవారం సందర్భం గా భక్తులు భారీ సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు ముందస్తుగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు చెల్లించుకుని, అభిషేకాలు, అన్నపూజలు, చండీ హెూమం, సత్య నారాయణ వ్రతం, నిత్య కళ్యాణం, కుంకుమ పూజలు తదితర వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

## శ్రీ భీమేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రముఖులు



వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) డిసెంబర్ 29 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని వేములవాడ ఏ ఎస్ పి కే. రుత్విక్ సాయి (ఐపీఎస్) , ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ %-% ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు ఐపీఎస్ కుటుంబ సమేతం గా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా స్వామి వారి మండపం లో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అంద జేశారు. అనంతరం ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు వారికి శేష వస్త్రం అలంకరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ శివ సాయి ఆలయ ఉద్యోగులు ఉన్నారు.

## మాజీ సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : తెలంగాణలోని మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న మాజీ సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ రాజేందర్ ను సోమవారం టేకులపల్లి పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ హేయమైన చర్య అని విమర్శించారు. ప్రభుత్వం మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం వలన పలువురు సర్పంచులు అప్పుల పాలై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతుంటే ప్రభుత్వం కనీసం పెండింగ్ బిల్లులపై స్పష్టత ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. ప్రజా పాలన ప్రభుత్వంలో మాజీ సర్పంచులపై కక్ష సాధింపు ఎందుకు అని ప్రశ్నించారు. పెండింగ్ లో ఉన్న బిల్లుల ను తక్షణమే చెల్లించాలని, లేనియెడల కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.



## చత్రపతి శివాజీ మహా రాజు విగ్రహం ఏర్పాటు చేయాలి

సిరిసిల్ల (వాయిస్ టుడే న్యూస్) డిసెంబర్ 29 :రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న చౌరస్తా లో ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్,జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ,ఛత్రపతి శివాజీ మహా రాజు కేవలం ఒక రాజు మాత్రమే కాదు, భారతదేశ ఆత్మ గౌరవానికి, స్వాభి మానానికి, ధైర్యానికి ప్రతీక. ధర్మం,న్యాయం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పరిపాలించిన మహాను భావుడు. అలాంటి మహావీరు ని విగ్రహం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేయడం ద్వారా యువత కు స్ఫూర్తి లభిస్తుందని, దేశ భక్తి భావాలు మరింత బలపడ తాయని అన్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రజలు,విద్యార్థులు,యువకులు ఈ చౌరస్తా గుండా ప్రయాణి స్తుంటారు. అక్కడ ఛత్రపతి శివాజీ మహారాజు విగ్రహం ఏర్పాటు అయితే, అది కేవలం ఒక విగ్రహం కాకుండా త్యాగం, ధైర్యం, స్వదేశా భిమానం, పరాక్రమానికి నిలువెత్తు ప్రతీకగా నిలుస్తుంది అని తెలిపారు. ఈ కార్య క్రమం లో ప్రధాన కార్యదర్శి మెర్గు శ్రీనివాస్,మొర రవి, మొర శ్రీహరి, సూరం వినయ్, గాలి శ్రీనివాస్, దూడం సురేష్,సిద్ధి దేవరాజు, తది తరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
మంగళవారం 30 డిసెంబరు 2025

## ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### టిపిసిసి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య

మాదుగులపల్లి డిసెంబర్ 29 (వాయిస్ టుడే) : కొండేటి ముత్తమ్మ జ్ఞాపకార్థంగా మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ సొసైటీ అండ్ దీప్తి గ్రూప్ ఆఫ్ నర్సింగ్ ఇన్స్టిట్యూషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం మాదుగుల పల్లి మండలం ధర్మపురం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు టిపిసిసి ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య తెలిపారు. ఈ యొక్క శిబిరాన్ని నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, జిల్లా ఐపీఎస్ శరత్ చంద్ర పవర్ లు ప్రారంభిస్తారని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ఈ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు,కండ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గొప్ప అవకాశాన్ని మండల పరిసర ప్రాంత ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## ఇందిరమ్మ ఇంటితో సొంతి ఇంటి కల సాకారం

రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో రెండవ విడతలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు ఇట్టి సందర్భంగా సర్పంచ్ తలారి నాగమణి మాట్లాడుతూ లబ్ధిదారులు బొమ్మెన సాయమ్మ,పారిపెల్లి వర్షిణి,పురాణం సుస్మిత,పస్తం నాగమణి,చందా శ్రావణి,ఐలేని రాజవ్వ,బూస నవ్య,బొమ్మెన లతిక లకు మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణం చేపట్టి త్వరితగతి పూర్తి చేయాలని సూచించారు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని అని అర్హులైన వారికీ ఇండ్లు మంజూరు చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపి రాజ రెడ్డి,ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బాషా,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొల్ల నారాయణ,బేతి రాధవ్వ,తలారి రాజేష్,మోర్తాడ్ బాలయ్య వార్డ్ సభ్యులు అనుమల్ల రమ,కొల్ల ప్రమీల,బూస గంగమల్లయ్య,లింగం పెల్లి లక్ష్మణ్ నాయకులు నేమిల్ల స్వామిరెడ్డి,బొమ్మెన బాబు,అనుమల్ల సత్యనారాయణ, పురాణం భవాని, మిట్టపెల్లి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్థలం తక్కువగా ఉన్న వారి కోసం తెలంగాణ ప్రభుత్వం వినూత్న ఆలోచన.

### హుస్నాబాద్‌లో మొట్టమొదటి ఇందిరమ్మరెండు అంతస్తుల భవనం

### ప్రజల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుంది



హుస్నాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి) డిసెంబర్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చాలామంది పేద ప్రజలు స్థలం తక్కువగా ఉండి ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ స్థలం ఉన్న వారి కోసం రెండంతస్తుల నిర్మించుకునే విధంగా కార్యక్రమాన్ని తీసుకువచ్చింది ఇది ప్రభుత్వ వినూత్న కొత్త ఆలోచనగా చెప్పుకోవచ్చు దీనితో చాలామంది నిరుపేదల జీవితాల్లో వెలుగులు ప్రభుత్వం నింపింది అని ప్రజలు విశ్వసిస్తున్నారు. అయితే ఈరోజు 17వ వార్డులో పెట్టు గడి అరుణ సంపత్ దంపతులు తక్కువ స్థలం ఉందని చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండంతస్తుల ఇందిరమ్మ గృహంతో ఇల్లు నిర్మించుకోవాలనుకున్న తమ కల నెరవేరిందని ఇందుకు సహకరించిన తాజా మాజీ కౌన్సిలర్ వల్లపు రాజుకు సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్యకుకృతజ్ఞతలు తెలియజేశారు అంతేకాకుండా మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు చే రవేయడానికి ఇల్లు ఇల్లు తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుంటామని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు ప్రజలు ఎవరైనా తక్కువ స్థలం ఉంటే అప్లై చేసుకోవచ్చు అని ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాజీ కౌన్సిలర్ వల్లపు రాజు కాంగ్రెస్ నాయకులు పున్నసది తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ అధ్యక్షుడిగా గుర్రపు శ్రీనివాస్ నియామకం

### ప్రధాన కార్యదర్శిగా జన వేణి శ్రీనివాస్



హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ డివిజన్ TWJF యూనియన్ సభ్యుల సమావేశం హుస్నాబాద్‌లోని TWJF కార్యాలయములో సోమవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కౌన్సిల్ సభ్యులు వరయోగుల మురళీధర్ స్వామి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖుద్రత్ అలీ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా మహాసభలను విజయవంతం చేసిన ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన డివిజన్ కార్యకవర్గాన్ని ప్రకటించారు. డివిజన్ అధ్యక్షులుగా గుర్రపు శ్రీనివాస్,(వాయిస్ టుడే)ఉపాధ్యక్షులు పలుమారు సంతోష్ (ప్రజా వారధి), కొత్త పూర్ణచందర్, (రుద్ర న్యూస్), కోశాధికారిగా గాదగొని అఖిల్ (నినాదం),మీడియా కన్వీనర్ మార్క రాజు (నేటికేసరి), సహాయ కార్యదర్శిగా తౌట్ దిలీప్ కార్యవర్గ సభ్యులుగా బండి మధుసూదన్, పిన్నోజు సంజీవ్ గడిపే శేఖర్ కండే చక్రపాణి గూళ్ళ తిరుపతి లను ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ హుస్నాబాద్ డివిజన్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు జర్నలిస్టుల సామాజిక భద్రత ఉద్యోగ భద్రత అందరం కలిసికట్టుగా సాధించుకునేందుకు పోరాడుదాం అని డివిజన్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వివిధ హెూదాల్లో నియమతులైన వారందరూ తెలియజేశారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జాతీయ రాష్ట్ర జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

### విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

### రిటైర్డ్ ఐజి మురళి





నాగార్జునసాగర్ డిసెంబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: పైలాన్ ప్రభుత్వ మోడల్ హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి 1968-69 సంవత్సరం పూర్వ విద్యార్థుల సంఘం సౌజన్యంతో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ప్రభుత్వ మోడల్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శేషు అధ్యక్షత వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఐజి మురళి,వారి బృందం పాల్గొని విద్యార్థులకు క్రీడా దుస్తులు,షూస్,టై బెల్ట్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా రిటైర్డ్ ఐజి మురళి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయంతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని అన్నారు,విద్యార్థులకు తన అనుభవాలను వివరించారు ప్రతి విద్యార్థి కూడా లక్ష్యంతో చదువుకోవాలని సూచించారు,అనంతరం తిరుమలగిరి (సాగర్) ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఇష్టపడి చదువుకోవాలని తద్వారా విజయం సాధించగలుగుతారని అన్నారు,అనంతరం నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్,ఆర్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణను అవలంబించి తల్లిదండ్రుల ఆశయాలు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలి అన్నారు,ఎస్పీఎఫ్,ఎస్ఐ రఘుబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని కోరారు, ఈ కార్యక్రమంలో బత్తుల రామయ్య, కృష్ణమోహన్,కె ఎస్ సి బోస్,పురుషోత్తం, రాజప్ప,సైదులు,అనంత రాములు, సాంబశివరావు,పోచయ్య సత్యనారాయణ, నార్ల రామదాసు,ఈశ్వరయ్య,మహారాజుల సేవా సంఘం అధ్యక్షులు భద్రయ్య, శ్రీదేవి, కాంగ్రెస్ నాయకులు జంగన్న, సాంబశివరావు, బుజ్జిబాబు, కరణ్, తదితరులు పాల్గొన్నారు.



## పశువులకు నట్టల నివారణ మందుల పంపిణీ

ఝరాసంగం డిసెంబర్ 29 (వాయిస్ టుడే): ఝరాసంగం మండల కేంద్రమైన బొప్పనపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ ముంగి అమృత్ మాట్లాడుతూ, "పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే గ్రామీణ ఆర్థికాభివృద్ధి సాధ్యం. నట్టల నివారణ వంటి కార్యక్రమాలు పశువులలో వ్యాధి నిరోధక శక్తిని పెంచి ఉత్పాదకతను మెరుగుపరుస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పనపల్లి గ్రామానికి చెందిన మొత్తం 233 మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది. కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ డా. పి. హర్షవర్ధన్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించారు. మండల పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఎం. శివకుమార్, రాములు, కృష్ణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రభాకర్, సంగమేశ్, కాంతయ్య తదితరులు రైతులకు నట్టల నివారణ ప్రయోజనాలు, పశు వుల సంరక్షణపై అవగాహన కల్పించారు.



## ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటు

### ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



హుస్నాబాద్ వాయిస్ టుడే ప్రతినిధి డిసెంబర్ 29 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటయింది ఇకనుంచి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు అయితే ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది మాట్లాడుతూసిద్దిపేట కమిషనర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు, హుస్నాబాద్ పట్టణంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగినది.

హుస్నాబాద్ లో ప్రతి శుక్రవారం అంగడి, పశువుల మార్కెట్ వంటి వాటి కారణంగా రద్దీ అధికంగా ఉండే మల్లెచెట్టు చౌరస్తా ప్రాంతాము, అంబేద్కర్ చౌరస్తా మరియు అక్కన్నపేట రోడ్డు కూడళ్ల వద్ద తరచుగా ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నట్లు అధికారులు గుర్తించడమైనది . ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను సజావుగా, నిరాటంకంగా నడిపించడానికి తక్షణ చర్యలో భాగంగా హుస్నాబాద్ లో ప్రత్యేక ట్రాఫిక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగినది. కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోస్ట్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్ తో పాటు ఏడుగురు సిబ్బంది తో ఏర్పాటు చేయడం జరిగినది. మైనర్ డ్రైవింగ్ , లైసెన్స్ లేని డ్రైవింగ్ చేస్తే ఈ – చలాన్ నేరుగా కొట్టుకే పంపించడం జరుగుతుంది, నిబంధనలు ఉల్లంఘించిన వెంటనే సదురు వాహనాన్ని పోలీసులు తాత్కాలికంగా స్వాధీనం చేసుకుంటారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు తరహా నిందితులను తప్పనిసరిగా కోర్టులో హాజరు పర్చాల్సి ఉంటుందని తెలిపారు . ప్రజలు అందరూ ట్రాఫిక్ నామాలను తప్పక పాటించాలని సూచించడమైనది. తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ హుస్నాబాద్ ఎస్సై లక్ష్మారెడ్డి ట్రాఫిక్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మహిళా ఆర్థిక స్వావలంబన దిశగా సింగరేణి సేవా సమితి ముందడుగు

### మందమర్రి సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ

మందమర్రి డిసెంబర్ 29 (వాయిస్ టుడే): మందమర్రి ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సుల శిక్షణ తరగతుల ప్రారంభోత్సవం, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం మందమర్రి సి.ఈ.ఆర్ క్లబ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సేవా అధ్యక్షురాలు ఎన్. శ్రీవాణి రాధాకృష్ణ హాజరై, నూతన వృత్తి శిక్షణ కోర్సులను ప్రారంభించి, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు.

2023%-24, 2024-%25 ఆర్థిక సంవత్సరాలలో వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పొందిన 607 మంది మహిళలకు టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్సుల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిక్షణ అనంతరం మహిళలు స్వయం ఉపాధి మార్గాలను అన్వేషించి ఆర్థికంగా స్వావలంబన సాధించాలని సూచించారు. సింగరేణి యాజమాన్యం సేవా కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటుందని, భవిష్యత్తులో మరిన్ని నూతన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళలు, యువతులు, యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి సంపాదించి తమ కుటుంబాలకు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డీజీఎం (పర్సనల్) మందమర్రి సిహెచ్. అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ నెల్సన్, వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

